# సామాజిక అసమానతలు..మినహాయింపులు

పోటీ పరీక్షల ప్రత్యేకం
సోషియాలజీ

### రిస్లే ప్రకారం జాతుల వర్గీకరణ

- 1901లో బ్రిటిష్ వారు రిస్లేను అధికారిక జనాభా లెక్కల కమిషనర్‌గా నియమించారు.
- రిస్లే పీపుల్ ఆఫ్ ఇండియా అనే పుస్తకం రాశారు.
- రిస్లే ప్రకారం భారతదేశంలో కింది 7 రకాల జాతులున్నాయి అవి
  1) టర్కీ ఇరానియన్లు
  2) నార్డిక్ ఆర్యన్లు
  3) స్కితో ద్రవిడియన్లు
  4) ఆర్యన్ ద్రవిడియన్లు
  5) మంగోలో ద్రవిడియన్స్
  6) మంగోలాయిడ్స్
  7) ద్రవిడియన్స్

### జాతి

- ఎం.ఎన్. శ్రీనివాస్ ప్రకారం జాతి అంటే ఒకే రకమైన భాష, మతాన్ని కలిగి ఉన్న సమూహం. సాధారణంగా జాతులు మూడు రకాలు.
  నీగ్రోయిడ్ నలుపు
  మంగోలాయిడ్ పసుపు
  కాకసాయిడ్ తెలుపు

**భారతదేశంలోని ప్రాచీన వైద్య గ్రంథాలు**

చరకుడు – చరక సంహిత
ధన్వంతరి – ఆయుర్వేద
సుశ్రుతుడు –సుశ్రుత సంహిత (శస్త్ర చికిత్స)
పతంజలి – యోగ
ఆయుష్ – ఆయుర్వేద, యోగ, నేచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి ఈ విభాగం ఆయుష్ అనే మంత్రిత్వ శాఖ ఆధీనంలో పనిచేస్తుంది.


### వేద కాలంలో స్త్రీల అంతస్తు

- స్త్రీ నిర్ణయం తీసుకోవడంలో సభలు, సమితిలో భాగస్వామిగా ఉండేది. పరిపాలన, అధికారంలో పురుషులతో సమానంగా పాత్ర వహించేది.
- రుగ్వేద కాలంలో స్త్రీ అంతస్తు ఉన్నతంగా ఉండేది. అధర్వణ వేద కాలం నాటికి స్త్రీ అంతస్తు కొద్దిగా తగ్గిపోయింది.
- 19, 20, 21వ శతాబ్దాల్లో స్త్రీ అంతస్తు నెమ్మదిగా పెరుగుతూ వస్తోంది.
- బౌద్ధుల కాలంలో బుద్ధుడు జీవించి ఉన్నప్పుడు స్త్రీలకు సన్యాస ఆశ్రమంలో జీవించి ఉండటానికి అర్హత లేదని చరిత్రలో రాసి ఉంది.

### సామాజిక స్తరీకరణ

- సమాజంలోని కొన్ని వర్గాలు ఏదో ఒక ప్రత్యేక కారణాలతో సామాజిక ప్రక్రియలో లేదా అభివృద్ధి ప్రక్రియలో విలీనం కానటువంటి ప్రత్యేక పరిస్థితులనే సామాజిక మినహాయింపు లేదా సామాజిక నెట్టివేత అంటారు.
- ఈ పదాన్ని మొదట వాడినవారు – రీన్ లెవోయిర్ (ఫ్రాన్స్)
- ఈ పదాన్ని భారతదేశంలో మొదటగా వాడినది అమర్త్యసేన్
- దేశంలో కులం, మతం, తెగ, లింగ, ప్రాంత భేదం, వైకల్యం, వృద్ధాప్యం వంటి సాంఘిక నిర్మితుల వల్ల సమాజం నుంచి వెలికి గురైన వారు సరైన హక్కులు పొందలేకపోతున్నారు.
- మానవ పరిణామ క్రమంలో భాగంగా సమాజంలో అధికారం, హోదా, సంపద పంపిణీలో కొన్ని వర్గాల పట్ల వివక్ష జరిగింది. ఫలితంగా ఈ వర్గాలు తీవ్రమైన వెనుకబాటు తనానికి గురయ్యాయి.
- దేశంలో సామాజిక మినహాయింపునకు ప్రధాన కారణం – కులం

### సామాజిక అసమానతలు




- సమాజంలోని కొందరు మిగతా వారితో పోల్చితే ఎక్కువ శక్తియుక్తులను సామర్థ్యాలను కలిగి ఉంటారు.
- ఈ సామర్థ్యాలు ఆర్థిక, విద్య, సాంస్కృతిక రాజకీయ పరమైనవి కావచ్చు.
- ఇదే సందర్భంలో కొందరు అల్ప శక్తి యుక్తులను, సామర్థ్యాలను కలిగి ఉండవచ్చు . దీనివల్లే సమాజంలో అసమానతలు ఏర్పడ్డాయి. సమాజంలో ఈ అసమానతలు వల్ల కొన్ని అంతస్తులు లేదా స్తరాలు ఏర్పడతాయి. దీన్నే సామాజిక స్తరీకరణ అంటారు.

### సామాజిక మినహాయింపు అమర్త్యసేన్ భావన

- అమర్త్యసేన్ అభిప్రాయం ప్రకారం సామాజిక మినహాయింపు అనేది రెండు రకాలు.

1) **పూర్తిస్థాయి సామాజిక మినహాయింపు:** సమాజంలో పేదరికం వంటి విభిన్న కారణాలను చూపిస్తూ పూర్తిగా హక్కులు, రక్షణలు పొంద లేని పరిస్థితిని పూర్తిస్థాయి సామాజిక మినహాయింపు అంటారు.
2) **సామాజిక మినహాయింపు:** నెట్టి వేయబడిన వర్గాలకు హక్కులు, రక్షణలు, భాగస్వామ్యం కల్పించినట్లయితే దాన్ని పాక్షిక సామాజిక మినహాయింపు అంటారు.

### సామాజిక మినహాయింపు రకాలు

**రాజకీయ మినహాయంపు :** రాజకీయ ప్రక్రియలు లేదా హక్కుల నుంచి వ్యక్తులను లేదా వర్గాలను నెట్టివేయడం

**ఆర్థిక మినహాయింపు :** ఆర్థిక ప్రక్రియల నుంచి నెట్టివేయడం, ఆర్థిక వనరులపై నియంత్రణ లేదా నిషేధం.

**సామాజిక మినహాయింపు :** సాంఘిక ప్రక్రియ, సామాజిక స్థాయిలో తగిన హోదా, భాగస్వామ్యం ఇవ్వకపోవడం.

**సాంస్కృతిక మినహాయింపు:** ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక సంబంధ విషయాల్లో నియంత్రణ లేదా నిషేధం.

### సామాజిక మినహాయింపు – నష్టాలు

- సామాజిక మినహాయింపు వల్ల విలువైన మానవ వనరులను స్వల్పంగా కానీ భారీగా కానీ వినియోగించుకోలేక పోతున్నాయి. సామాజిక మినహాయింపునకు గురైన వ్యక్తులు అసంతృప్తికి లోనవుతున్నారు. దీని ఫలితంగా ఉద్యమాలు తిరుగుబాట్లు, విప్లవాలు వచ్చి సామాజిక అనిశ్చితికి కారణం అవుతున్నాయి.
- సామాజిక మినహాయింపు పాటించే దేశాలు ప్రపంచ ర్యాంకింగ్‌లో వెనుకబడి పెట్టుబడులు మందగిస్తాయి.
- దీని ఫలితంగా ప్రపంచీకరణలో వెనుకబాటుతనం ఏర్పడుతుంది. రెండో ప్రపంచ యుద్ధానంతరం సంక్షేమ భావనలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడంతో భారతదేశంలో కూడా సాంఘిక మినహాయింపు వల్ల పీడించిన వారికి కొన్ని ప్రత్యేకమైన హక్కులను ఏర్పాటు చేశారు.

### గ్రామీణ సమాజం లక్షణాలు

- భారతదేశంలో అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో గ్రామీణ సమాజం కొన్ని పత్ర్యేక లక్షణాలను కలిగి ఉంది. కమ్యూనికేషన్‌తో సహా అనేక రంగాల్లో సాంకేతిక పురోగతి కారణంగా, ఈ విలక్షణమైన అనేక లక్షణాలు క్రమంగా పరివర్తన చెందుతున్నాయి. కానీ ఇప్పటికీ అనేక గ్రామీణ సమాజాల్లో ఈ లక్షణాలు చాలా ఉన్నాయి. ఈ ప్రాథమిక లక్షణాల్లో కొన్ని కింద ఇవ్వబడ్డాయి.
- **ప్రకృతితో పరిచయం:** ప్రధానంగా వృత్తిపరమైన అవసరాల కారణంగా
- **వృత్తి :** వ్యవసాయం అనేది పశుపోషణ, అనుబంధ కార్యకలాపాల ద్వారా మద్దతు ఇచ్చే ప్రాథమిక వృత్తి
- కమ్యూనిటీ పరిమాణం సాధారణంగా చిన్న తరహా వ్యవసాయం పరిశ్రమల కంటే మనిషి నిష్పత్తిలో ఎక్కువ భూమిని కలిగి ఉంటుంది.
- **జనాభా సాంద్రత :** తక్కువ సాంద్రత సభ్యుల మధ్య ఎక్కువ సాన్నిహిత్యాన్ని తెస్తుంది.
- **జనాభా సజాతీయత :** వృత్తులు సంస్కృతి, ఆచారాలు మొదలైన వాటి సజాతీయ అంతరాలు ఉంటాయి.
- **సామాజిక భేదం, స్తరీకరణ :** వాటి సజాతీయ స్వభావం కారణంగా తక్కువ స్థాయి సామాజిక భేదం, స్తరీకరణ కనిపిస్తుంది.
- **సామాజిక చలనశీలత :** గ్రామంలో తక్కువ స్థాయి సామాజిక చలనశీలత ఉంటుంది.
- **సామాజిక పరస్పర చర్య :** తక్కువ జనాభా సాంద్రత కారణంగా తక్కువస్థాయి పరస్పర చర్య కానీ, గ్రామీణ ప్రజలకు ఎక్కువ ప్రాథమిక పరిచయాలు ఉంటాయి.
- **సామాజిక నియంత్రణ :** అధికస్థాయి సామాజిక నియంత్రణ ఫిరాయింపులకు బహిష్కరణ వంటి కఠినమైన శిక్షలు ఉంటాయి.
- **సామాజిక ఏకత్వం :** గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తుంది.
- **నాయకత్వ నమూనా:** సాధారణంగా సంప్రదాయంగా ఉంటుంది. వ్యక్తికి తెలిసిన వ్యక్తిగత లక్షణాలపై ఆధారపడి ఉంటుంది. లేదా కొన్ని సార్లు వంశపారంపర్యంగా ఉంటుంది.
- **జీవన ప్రమాణం:** సాధారణంగా తక్కువ ఉంటుంది.

### వర్ణ వ్యవస్థ

- వర్ణ వ్యవస్థలో సామాజిక గమనశీలత ఉంటుంది. ఈ నాలుగు వర్ణాలు శ్రమ విభజనకు చక్కని ఉదాహరణ.
- వేదాలు అభ్యసనం చేయాలంటే, ఉపనయనం అనే క్రతువు నిర్వహించాలి.
- బ్రాహ్మణ విద్యాభ్యాసం : 8 సం.లు
- క్షత్రియుల విద్యాభ్యాసం : 10 సం.ల
- వైశ్యుల విద్యాభ్యాసం : 12 సం.ల

### వర్ణాశ్రమాలు

- వర్ణాశ్రమాలు 4 రకాలు అవి

1) **బ్రహ్మచర్యం:** బ్రహ్మచర్య ఆశ్రమం అనేది వైదిక ఆశ్రమ విధానం ప్రకారం ఒక వ్యక్తి జీవితంలోని మొదటి దశ లేదా ఆశ్రమజీవితంలో ఈ దశలో ఒక వ్యక్తి గురుకులంలో నివసిస్తున్నప్పుడు జ్ఞానాన్ని పొందుతాడు. అతన్ని బ్రహ్మచారి అని పిలుస్తారు. అంతిమ జ్ఞానాన్ని సాధించడంపై తన శక్తులన్నింటినీ కేంద్రీకర్తారు బ్రహ్మచర్య ఆశ్రమం అనేది నేర్చుకోవడానికి, వృద్ధికి మంచి సమయం.
2) **గృహస్థ ఆశ్రమం :** ఒక బ్రహ్మచారి తన చదువు పూర్తి చేసిన తర్వాత గృహస్థ ఆశ్రమంలోకి ప్రవేశిస్తాడు. అక్కడ అతను జీవనోపాధిని పొందడం ద్వారా, మిగిలిన మూడు ఆశ్రమాలను కొనసాగించడంలో సహాయం చేయడం ద్వారా విధులను నెరవేర్చడానికి ప్రయత్నిస్తాడు. కాబట్టి గృహస్థుడికి దానం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది.
3) **వానప్రస్థ ఆశ్రమం:** గృహస్థ ఆశ్రమ బాధ్యతలన్నింటినీ పూర్తి చేసిన తర్వాత వానప్రస్థ ఆశ్రమంలోకి ప్రవేశిస్తారు. అందులో అతను తన ఇంటిని త్యజించి అడవికి వెళ్తాడు, నేర్చుకున్న వాటిని పంచుకుంటాడు. ఈ పదం వన+ ప్రస్థతో రూపొందించబడింది. వన అంటే అడవి, ప్రస్థ అంటే అడవికి మార్గం. ఇది వైదిక ఆశ్రమ వ్యవస్థలో ఒక వ్యక్తి జీవితంలో మూడోదశ.
4) **సన్యాసాశ్రమం:** సర్వ సంపదలు ఉన్న వాడైనను వాటిని త్యజించి తీవ్ర వైరాగ్యం కలిగి ప్రాపంచిక భోగాలపై విరక్తుడై మోక్షాభిలాషతో ప్రేరేపించబడినవాడు ఇతడు స్వభావ సన్యాసి.

### కులం

**నిర్వచనం**

- ఒక పేరు గల అంతర్ వివాహ సమూహం అని ఎడ్వర్డ్ బ్లంట్ పేర్కొన్నాడు.
  1) CASTE – అనేది ఆంగ్ల పదం
  2) Castus అనే స్పానిష్ పదం నుంచి క్యాస్ట్ అనే పదం ఆవిర్భవించినది. (తెగ లేదా జాతి)
  3) లాటిన్ భాషలో క్యాస్ట్ అంటే శుద్ధమైనది
  4) మొదటిసారి కులం అనే పదం పోర్చుగీస్ వారు 1563 మధ్యకాలంలో భారతదేశంలో వాడారు.
  5) శ్రమశక్తిని దోచుకోవడానికి చేసిన శారీరక శ్రమ విభజన అని అంబేద్కర్ కులం గురించి చెప్పారు.
  6) లుండ్బర్గ్: కులం అనేది బంధిత సామాజిక వర్గం అని అన్నారు.

రుగ్వేద కాలంలో సమాజంలో మూడు విభాగాలు ఉండేవి అవి
1) బ్రహ్మ – పురోహిత
2) క్షేత్ర – సైనిక 3) విస్ – సామాన్యులు

**కుల వ్యవస్థ విధులు**

- కుల వ్యవస్థ వృత్తులను ప్రసాదిస్తుంది. గుర్తింపును ఇస్తుంది.
- సమాజాన్ని చిన్న చిన్న సమూహాలుగా విభజిస్తుంది. సాంఘిక భద్రత, నియంత్రణ, లైంగిక నియంత్రణ చేస్తుంది.

**లక్షణాలు**

- కులం అనేది ఉపకులాల సమూహాలతో ఏర్పాటయింది.
- ప్రతి కులానికి ఆశ్రిత కులం, ప్రత్యేక సంస్కృతి ఉంటాయి
- ప్రతి కులం వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తుంది.
- కులాన్ని కులమే పరిపాలించుకుంటుంది.

**కుల వ్యవస్థ వల్ల కలిగే నష్టాలు**

- హట్టన్ కులవ్యవస్థ మంచిదే కానీ దాన్ని సంస్కరించాలి అని అన్నారు.
- అవకాశాలు కులంలో తగ్గుతూ వస్తున్నాయి (కుల వృత్తులు).
- ఐక్యతకు భంగం కలిగింది. వర్గపోరాటాలు ఏర్పడుతున్నాయి.
- ఆపాదించిన అంతస్తులుగా జన్మతః ప్రసాదించింది. ఊర్ధ్వగమనం లేదు
- కులంలోని కఠినమైన నియమాల వల్ల స్త్రీ అంతస్తు తగ్గించారు.
- అస్పృశ్యత, పవిత్రత, అపవిత్రత అని భేద భావాలు ఏర్పడతాయి.

**ఉదా:** ఖాప్ పంచాయతీలు జాట్ అనే సామాజిక వర్గంలో హర్యానాలో ఏర్పడటం వల్ల పరువు హత్యలు అధికంగా జరుగుతున్నాయి.

**రిజర్వేషన్ ఉద్యమాలు**

- 2006 నుంచి గుజ్జర్ నాయకుడు కిరోరి సింగ్ బైంస్లా ఓబీసీ కోటాలో 5 శాతం సీట్లు గుజ్జర్లకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. ఓబీసీలకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్‌లోనే కోటా ఉండాలని గుజ్జర్లు కోరుతున్నారు.

**కుల వ్యవస్థ, వర్ణ వ్యవస్థకు మధ్యగల తేడాలు**

| కులవ్యవస్థ | వర్ణ వ్యవస్థ |
|---|---|
| అంతర్ వివాహం | అంతర్ వివాహం కాదు |
| భారతదేశంలో కనిపించేది | అంతర్జాతీయ గుర్తింపు |
| దృఢ స్వభావం | విభిన్న వర్ణాల వారు పోటీ చేత ప్రేరేపించబడతారు |
| సంస్కారపరమైన అంశాలు | సత్తా, సంపద అనేవి వ్యక్తి అంతర్గత |
| తెలియజేస్తుంది (సత్తా, సంపద, ప్రమాణం) | నైపుణ్యం ద్వారా లభిస్తాయి. |
| ఊర్ధ్వ గమనం లేదు | ఊర్ధ్వ గమనం ఉంటుంది |

బి.పురుషోత్తం రెడ్డి
ఫ్యాకల్టీ, ఏమర్స్ విల్
9030925817



విద్య, ఉద్యోగ సమాచారం

### ఆర్‌సీబీలో...

**రీజనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ (ఆర్‌సీబీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: కన్సల్టెంట్ (టెక్నికల్ ఎక్స్‌పర్ట్ సర్వీస్ ప్రొవైడర్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 30
- వెబ్‌సైట్: https://www.rcb.res.in

### నిట్‌లో...

**సూరత్‌లోని సర్దార్ వల్లభాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- పోస్టులు: గ్రేడ్–2 అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 6
- వెబ్‌సైట్: http://www.svnit.ac.in

### అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీలో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- కోర్సులు: అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సు–2024 (ఫౌండ్రీ టెక్నాలజీ, ఫోర్జ్ టెక్నాలజీ)
- అర్హతలు: బీఈ/బీటెక్‌లో ఆటోమొబైల్, మెకానికల్ లేదా మెటలర్జీ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణులైన వారు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 31
- వెబ్‌సైట్: http://www.nifft.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- ఉద్యమచరిత్ర, టెట్ డీఎస్సీ : బయాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# మౌజియన్ అనే గ్రీకు పదానికి అర్థం?




1. విజ్ఞానశాస్త్ర తరగతులకు ప్రయోగశాలను ఉపయోగించడంతో 5 రకాల లక్ష్యాలు (నైపుణ్యాలు, భావనలు, వైఖరులు, జ్ఞాన సంబంధ సామర్థ్యాలు, విజ్ఞాన శాస్త్ర స్వభావాన్ని అర్థం చేసుకోవడం) సాధించవచ్చని చెప్పింది?
   1) షుల్మాన్ 2) టామిర్
   3) 1, 2 4) కార్టర్
2. షుల్మాన్, టామిర్‌లు రచించిన గ్రంథం?
   1) Second Handbook of Research on Teaching
   2) Teaching of Science by using Local resources
   3) Source book for Science Teaching
   4) పైవన్నీ
3. సేవేజ్‌గ్రామ్ (1966) సూచనల ప్రకారం ప్రాథమిక పాఠశాలలో బెంచీల మధ్య దూరం ఎంత ఉండాలి?
   1) 0.5 మీ 2) 0.7 మీ
   3) 1 మీ 4) 1.3 మీ
4. సేవేజ్ గ్రామ్ సూచనల ప్రకారం 6, 7 తరగతుల విద్యార్థులకు బెంచీల మధ్య దూరం ఎంత ఉండాలి?
   1) 0.5 మీ 2) 0.7 మీ
   3) 1 మీ 4) 1.3 మీ
5. శాస్త్రీయ ప్యానెల్ సూచనల మేరకు ప్రతి విద్యార్థికి – చదరపు అడుగుల వైశాల్యం కేటాయించాలి?
   1) 30 2) 19.6
   3) 865 4) 160
6. ఆర్ హెచ్ నైట్ హౌస్ నమూనా ప్రకారం తయారు చేసిన ప్రయోగశాల?
   1) ఉపన్యాస ప్రయోగశాల
   2) ఉపన్యాసగది ప్రయోగశాల
   3) బహుళ ప్రయోజన ప్రయోగశాల
   4) జీవశాస్త్ర ప్రయోగశాల
7. 1964లో నియమించిన మాధ్యమిక శాస్త్రీయ విద్యా ప్యానెల్ వారు యునెస్కో ప్లానింగ్ మిషన్ సూచనల మేరకు నిర్మించిన ప్రయోగశాల?
   1) ఉపన్యాస ప్రయోగశాల
   2) ఉపన్యాసగది ప్రయోగశాల
   3) బహుళ ప్రయోజన ప్రయోగశాల
   4) జీవశాస్త్ర ప్రయోగశాల
8. ఆర్ హెచ్ వైట్‌హౌస్ రూపొందించిన ప్రయోగశాల?
   1) ఉపన్యాస ప్రయోగశాల
   2) ఉపన్యాస గది ప్రయోగశాల
   3) సర్వ ప్రయోజన ప్రయోగశాల
   4) జీవశాస్త్ర ప్రయోగశాల
9. ఉపన్యాస గది ప్రయోగశాలకి సంబంధించి నిజం కానిది?
   1) దీన్ని ఆర్ హెచ్ వైట్ హౌస్ రూపొందించారు
   2) దీని కొలతలు 45 x 25
   3) తరగతిలో 40 మంది ప్రయోగాచరణకి 20 మందికి ఉపయోగపడుతుంది
   4) తరగతి గదిలో 15 x 10 పరిమాణం ఉన్న నల్లబల్లని అమర్చాలి
10. యునెస్కో ప్లానింగ్ కమిషన్ నిపుణుల సూచనల ఆధారంగా 1964లో మాధ్యమిక పాఠశాలల శాస్త్రీయ విద్యా ప్లానింగ్ రూపొందించిన ప్రయోగశాల?
   1) ఉపన్యాస ప్రయోగశాల
   2) ఉపన్యాస గది ప్రయోగశాల
   3) సర్వ ప్రయోజన ప్రయోగశాల
   4) జీవశాస్త్ర ప్రయోగశాల
11. సగభాగం తరగతి గదిలోనూ, సగభాగం ప్రయోగశాలగానూ ఉపయోగించే ప్రయోగశాల?
   1) ఉపన్యాస ప్రయోగశాల
   2) ఉపన్యాస గది ప్రయోగశాల
   3) సర్వప్రయోజన ప్రయోగశాల
   4) జీవశాస్త్ర ప్రయోగశాల
12. ఉపన్యాస గది ప్రయోగశాలలో ఎన్ని గ్యాలన్‌లు పట్టే నీటి తొట్టిని ఉంచాలి?
   1) 1000 2) 2000
   3) 3000 4) 4000
13. బోధన, ప్రయోగం రెండూ వేర్వేరు ఏ ప్రయోగశాలలు?
   1) ఉపన్యాస ప్రయోగశాల
   2) ఉపన్యాస గది ప్రయోగశాల
   3) సర్వ ప్రయోజన ప్రయోగశాల
   4) జీవశాస్త్ర ప్రయోగశాల
14. 40 మందికి సరిపోవాలంటే సర్వ ప్రయోజనాల ప్రయోగశాలల పరిమాణం ఎంత ఉండాలి?
   1) 45′ x 25′ 2) 45′ x 20′
   3) 47′ x 25′ 4) 47′ x 27′
15. ఒకేసారి 42 మంది విద్యార్థులు పనిచేయడానికి ఉపన్యాస ప్రయోగశాల ఎన్ని చదరపు అడుగులు ఉండాలి?
   1) 490 చ.అ. 2) 160 చ.అ
   3) 525 చ.అ 4) 825 చ.అ
16. ఒక ఉపాధ్యాయుడు మైక్రోస్కోప్‌ను, ఎపిడయోస్కోప్‌ను, HCL, $H_2SO_4$లను కొనుగోలు చేసాడు. వీటిని ముందు ఏ పట్టికలో నమోదు చేయాలి?
   1) వినియోగ వస్తువుల పట్టిక
   2) శాశ్వత వస్తువుల పట్టిక
   3) ప్రవేశ పట్టిక
   4) మైక్రోస్కోప్, ఎపిడయోస్కోప్ శాశ్వత వస్తువుల పట్టిక, HCL, $H_2SO_4$ వినియోగ వస్తువుల పట్టిక
17. తమన్నా అనే విద్యార్థిని కిరణజన్య సంయోగక్రియలో $CO_2$ అవసరమని నిరూపించే ప్రయోగంలో గాజు సీసాను పగలగొట్టింది, AVS అనే జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ఏ పట్టికలో నమోదు చేయాలి?
   1) జారీ చేసే రిజిస్టర్
   2) పగిలే వస్తువుల పట్టిక
   3) పగిలిన వస్తువుల పట్టిక
   4) వినియోగ వస్తువుల పట్టిక
18. శ్వాసక్రియలో వేడి విడుదలవుతుందని నిరూపించే ప్రయోగంలో థర్మామీటర్లు, క్లినికల్ ఫ్లాస్కులు, పొడి, మొలకెత్తిన శనగవిత్తనాలను విద్యార్థులకు ఇచ్చారు. అప్పుడు ఉపాధ్యాయుడు నమోదు చేయాల్సిన పట్టిక ?
   1) జారీ చేసే రిజిస్టర్
   2) పగిలే వస్తువుల పట్టిక
   3) పగిలిన వస్తువుల పట్టిక
   4) వినియోగ వస్తువుల పట్టిక
19. పగిలిన వస్తువులను నమోదు చేయడానికి ఉపయోగించే రిజిస్టర్?
   1) బ్రేకబుల్ రిజిస్టర్
   2) బ్రేకేజ్ రిజిస్టర్
   3) వినియోగ వస్తువుల పట్టిక
   4) పైవన్నీ
20. ఉపాధ్యాయుడు హైడ్రోక్లోరిక్ ఆమ్లం, సోడియం హైడ్రాక్సైడ్‌ను కొన్న తర్వాత ముందుగా దేనిలో నమోదు చేయాలి?
   1) రసాయన పదార్థాల రిజిస్టర్
   2) వినియోగ వస్తువుల రిజిస్టర్
   3) పగలని వస్తువుల స్టాక్ రిజిస్టర్
   4) ప్రవేశ పట్టిక
21. ఒక విషయానికి సంబంధించిన సామగ్రి, బోధనోపకరణాలు ఒక ప్రత్యేక గదిలో పద్ధతి ప్రకారం వినియోగించడానికి ఏర్పాటు చేసిన గదిని ఏమంటారు?
   1) పాఠశాల స్టోర్ రూమ్
   2) ప్రయోగశాల
   3) గ్రంథాలయం
   4) పైవన్నీ
22. ఉపకరణాలు, సామగ్రి ఒక గదిలో ప్రత్యేకంగా పద్ధతి ప్రకారం వినియోగించడానికి ఏర్పాటు చేసుకొని నిర్వహించడానికి అవసరమైనది ?
   1) గ్రంథాలయం 2) తరగతి గది
   3) కళాక్షేత్రం 4) ప్రయోగశాల
23. కింది వాటిలో సాంఘికశాస్త్ర ప్రయోగశాల వనరు?
   1) మ్యాప్ 2) గ్లోబ్
   3) వర్షమాపకం 4) పైవన్నీ
24. తాళపత్ర గ్రంథాలు, శాసన నమూనాలు, చిత్రాలు పురాతన నాణేలు మొదలైనవి ప్రయోగశాలలో ఏ రకమైన వనరులు?
   1) భూగోళశాస్త్ర ఉపకరణాలు
   2) సంప్రదింపు గ్రంథాలు
   3) చారిత్రక ఆధారాల సామగ్రి
   4) ముడి సామగ్రి
25. విద్యార్థుల్లో అన్వేషణ పరిశోధన, పరిశీలన మొదలైనవాటిపై అవగాహన కలిగించడానికి దోహదపడేవి?
   1) ప్రయోగశాల 2) గ్రంథాలయం
   3) పాఠ్యగ్రంథం 4) ఆడిటోరియం
26. సాంఘికశాస్త్ర బోధన – అభ్యసనకు ఉపయోగపడే ప్రయోగశాల?
   1) పాఠశాల 2) బ్యాంకు
   3) సమాజం 4) తరగతి గది
27. వివిధ రకాల శాస్త్రీయ ప్రయోగశాల ఏ సామాజిక వనరులకు ఉదాహరణ?
   1) శాస్త్రీయ వనరులు
   2) ఆర్థిక వనరులు
   3) భౌగోళిక వనరులు
   4) చారిత్రక వనరులు
28. సాంఘికశాస్త్ర ప్రయోగశాల అవసరం?
   ఎ) సాంఘికశాస్త్ర బోధనకు అవసరమైన వాతావరణం కల్పించడం
   బి) సాంఘికశాస్త్ర బోధనను ఆసక్తిదాయకంగా చేస్తుంది
   సి) బోధనా సమయం వృథా కాకుండా చేస్తుంది
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) ఎ, బి, సి
29. మట్టి నమూనాలు, శిలలు నమూనాలు, ఖనిజ నమూనాలు, అగ్నిపర్వతం, జలపాతం మొదలైనవి సాంఘికశాస్త్ర ప్రయోగశాలలో ఏ రకమైన వనరులు?
   1) సంప్రదింపు గ్రంథాలు
   2) ముడి సామగ్రి
   3) భూగోళశాస్త్ర ఉపకరణాలు
   4) చారిత్రక ఆధారాల సామగ్రి
30. సాంఘికశాస్త్ర ప్రయోగశాలలో ముడి సామగ్రి?
   1) కార్డుబోర్డు 2) ప్లైవుడ్
   3) రంగు కాగితాలు 4) పైవన్నీ
31. 'మౌజియన్' ఏ భాషా పదం?
   1) గ్రీకు 2) లాటిన్
   3) ఫ్రెంచ్ 4) అరబిక్
32. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన నేచురల్ హిస్టరీ మ్యూజియం ఎక్కడ ఉంది?
   1) న్యూయార్క్ 2) లండన్
   3) మాస్కో 4) బెర్లిన్
33. విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ మ్యూజియం ఉన్న ప్రాంతం?
   1) ఢిల్లీ 2) హైదరాబాద్
   3) బెంగళూరు 4) ముంబయి
34. బిర్లా సైన్స్ మ్యూజియం ఎక్కడ ఉంది?
   1) ఢిల్లీ 2) హైదరాబాద్
   3) బెంగళూరు 4) ముంబయి
35. భాభా అటామిక్ రీసెర్చ్ స్టేషన్ ఎక్కడ ఉంది?
   1) ఢిల్లీ 2) హైదరాబాద్
   3) బెంగళూరు 4) ముంబయి
36. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొదటి సైన్స్ ప్రదర్శన ఎప్పుడు జరిగింది?
   1) 1953 2) 1974
   3) 1968 4) 1964
37. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఎన్ని రోజులు జరుగుతుంది?
   1) 3 2) 4 3) 5 4) 7
38. రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఎన్ని రోజులు జరుగుతుంది?
   1) 3 2) 4 3) 5 4) 7
39. దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన ఎన్ని రోజులు నిర్వహిస్తారు?
   1) 3 2) 4 3) 5 4) 7
40. జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఎన్ని రోజులు జరుగుతుంది?
   1) 3 2) 4 3) 5 4) 7
41. అంతర్జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్ ఎన్ని రోజులు నిర్వహిస్తారు?
   1) 3 2) 4 3) 5 4) 7
42. రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఎవరు నిర్వహిస్తారు?
   1) DEO 2) SCERT
   3) NCERT 4) VITM
43. దక్షిణ భారతస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించేది?
   1) DEO 2) SCERT
   3) NCERT 4) VITM
44. జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించేది?
   1) DEO 2) SCERT
   3) NCERT 4) VITM
45. ఉపాధ్యాయుడు, ఇద్దరు విద్యార్థులు, మూడు ప్రదర్శనాంశాలతో ఏ స్థాయి ఎగ్జిబిషన్‌లో పాల్గొంటారు?
   1) రాష్ట్ర 2) దక్షిణ భారత
   3) జాతీయ 4) అంతర్జాతీయ
46. క్షేత్ర పర్యటనలో సోపానాలు వరుసగా?
   ఎ) ప్రణాళిక
   బి) అమలు చేయడం
   సి) అనుక్రమ కార్యక్రమాలు
   డి) సంసిద్ధం చేయడం
   1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి, బి
   3) డి, ఎ, బి, సి 4) డి, ఎ, సి, బి
47. క్షేత్ర పర్యటనలో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి ఎంత ఉండాలి?
   1) 1:10 2) 1:20
   3) 1:30 4) 1:40
48. వివిధ రకాల వస్తువులను సేకరించి, పొందుపరచి, భద్రపరిచే ప్రదేశాన్ని ఏమంటారు?
   1) సైన్స్ ఫెయిర్
   2) ప్లానిటోరియం
   3) సైన్స్‌క్లబ్
   4) సైన్స్ మ్యూజియం
49. మ్యూజియం అనే పదానికి మూలం మౌజియన్ అనే గ్రీకు పదం. దీనికి అర్థం?
   1) విద్యార్థుల నిలయం
   2) దేవతల నిలయం
   3) విద్యాదేవతల నిలయం
   4) ఉపాధ్యాయుల నిలయం
50. క్షేత్రపర్యటనలకు ఎడ్గార్‌డేల్ శంఖులో ఎన్నో స్థానం ఇచ్చారు?
   1) 3 2) 4 3) 5 4) 6

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.3 | 2.1 | 3.3 | 4.4 |
| 5.2 | 6.2 | 7.1 | 8.2 |
| 9.4 | 10.1 | 11.2 | 12.1 |
| 13.3 | 14.1 | 15.4 | 16.3 |
| 17.3 | 18.1 | 19.2 | 20.4 |
| 21.2 | 22.4 | 23.4 | 24.3 |
| 25.1 | 26.3 | 27.1 | 28.3 |
| 29.3 | 30.4 | 31.1 | 32.2 |
| 33.3 | 34.2 | 35.4 | 36.3 |
| 37.1 | 38.2 | 39.3 | 40.4 |
| 41.4 | 42.2 | 43.4 | 44.3 |
| 45.2 | 46.3 | 47.2 | 48.4 |
| 49.3 | 50.3 | | |

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..